అల్లాపూర్‌లో రాస్తారోకోలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, కార్పొరేటర్ సబీహాబేగం



మియాపూర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

మోదీ చిత్రపటానికి చెప్పులదండ వేసి నిరసన తెలుపుతున్న మహిళా కార్యకర్తలు

- కేంద్రం ఎన్ని జిమ్మిక్కులు చేసినా.. కేసీఆర్ అదరడు, బెదరడు
- ఎమ్మెల్యేలు గాంధీ, మాధవరం, ఎమ్మెల్సీ కె. నవీన్‌కుమార్
- కవిత అరెస్ట్‌కు నిరసనగా భారాసా శ్రేణుల ఆందోళన
- మోదీ చిత్రపటానికి చెప్పులదండవేసి నిరసన తెలిపిన మహిళా కార్యకర్తలు

కేసీఆర్‌ను ఎదుర్కోలేక.. రాజకీయ కుట్ర

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,షాపూర్‌నగర్ చౌరస్తా వద్ద జరిగిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

జీడిమెట్ల పోలీస్‌లు అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు

మూసాపేట చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

మియాపూర్/అల్లాపూర్/దుండిగల్/మూసాపేట, మార్చి 16 : మోదీ ఏ రాష్ట్రానికి ప్రచారానికి వచ్చినా పార్టీ శ్రేణులతోపాటు ఈడీ ఐటీ విభాగాలతో రావడం పరిపాటని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. తెలంగాణలో అత్యంత శక్తివంతమైన తొలి సీఎం కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక బీజేపీ, కాంగ్రెస్‌లు కుట్ర పన్నాయని, అందులో భాగమే కవిత అక్రమ అరెస్ట్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ బెదిరింపులకు భయపడే వ్యక్తి కేసీఆర్ కాదని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌ను నిరసిస్తూ కార్పొరేటర్లు నాగేందర్ యాదవ్, నార్నె శ్రీనివాస్‌రావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్‌రెడ్డి, మాధవరం రోజాదేవి రంగారావు, మాజీ కార్పొరేటర్ సాయిబాబా సహా నియోజకవర్గ వ్యాప్త పార్టీ శ్రేణులతో కలిసి శనివారం మియాపూర్ చౌరస్తాలో నిర్వహించిన నిరసనలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ సంస్థలను తన జేబు సంస్థలుగా మోదీ ప్రభుత్వం దుర్వినియోగపరుస్తున్నదన్నారు. న్యాయస్థానాలు చట్టాలపై తమకు పూర్తి విశ్వాసం ఉన్నదని, అతిత్వరలో కవిత నిర్దోషిగా బయటకు వస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, ఆయా డివిజన్ పార్టీల అధ్యక్షులు, మహిళా నేతలు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అల్లాపూర్‌లో...

అల్లాపూర్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నాయని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ ఆరోపించారు. శనివారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ చౌరస్తాలో స్థానిక కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్‌తోపాటు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అక్రమ అరెస్ట్ చేయడంపై ప్రజలు నిరసన కార్యక్రమాలలో పాలు పంచుకోవడంతో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకించినట్లు రుజువు అయిందని తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మైనార్టీ నాయకులు ఎండీ గౌసుద్దీన్, వీరారెడ్డి, జహీద్ శరీఫ్‌బాబు, జితేందర్, కొండం శ్రీనివాస్‌రెడ్డి, జగన్నాథం, రవీందర్ రెడ్డి, సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్‌లో..

దుండిగల్ : దర్యాప్తు సంస్థలను కీలుబొమ్మలుగా చేసుకుని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోదీ అవలంభిస్తున్న కక్షసాధింపు చర్యలను, అప్రజాస్వామిక పద్ధతుల్లో, అనైతికంగా భారత జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, షాపూర్‌నగర్‌లోని ఉషోదయా చౌరస్తా బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపు మేరకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు సూచనలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిల్‌ల ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు, అభిమానులతోపాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లజెండాలు చేతబూని నిరసన ప్రదర్శించారు. పలువురు బీఆర్ఎస్ మహిళా నేతలు, కార్యకర్తలు ఆగ్రహంతో ప్రధాని మోదీ చిత్రపటానికి చెప్పుల దండ వేసి నిరసన తెలియజేశారు. దీంతో నిరసన తెలియజేస్తున్న బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేసి ఠాణాకు తరలించి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

బాలానగర్‌లో..

బాలానగర్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అక్రమ అరెస్ట్ చేయడంపై తెలంగాణ ప్రజలు నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టి తమ నిరసన తెలియజేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి, ఫతేనగర్, బేగంపేట, మూసాపేట, అల్లాపూర్, బాలాజీనగర్, కేపీహెచ్‌బీకాలనీ డివిజన్లలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్‌రెడ్డి, ముద్దం నర్సింహ యాదవ్, మూసాపేటలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ తదితరులు రాస్తారోకోలు నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

మూసాపేటలో..

మూసాపేట: ఎమ్మెల్సీ కవితను కేంద్ర ప్రభుత్వం అప్రజాస్వామికంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు శనివారం మూసాపేట డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలో మూసాపేట చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. లిక్కర్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకున్నా కవితను ఈడీ అరెస్టు చేసిందన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్. సత్యనారయణ, సీనియర్ నాయకులు నపారి చంద్రశేఖర్, కర్క రవీందర్, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్, తూము మనోజ్, తుకారాం, ప్రధాన కార్యదర్శి తిరుపతి, నర్సింహ, విష్ణు, రవిసింగ్, అబ్బులు, వెంకటస్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన రాగిడి



రాగిడి లక్ష్మారెడ్డిని శాలువాతో సత్కరిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్,మార్చి16 : మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి శనివారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శంభీపూర్‌రాజు లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతోసత్కరించారు. అనంతరం శంభీపూర్ రాజు మాట్లాడుతూ..లక్ష్మారెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజు

దుండిగల్, మార్చి 16:నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతోపాటు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ రెడ్డీస్ ఎవెన్యూ, ఆకృతి అపార్ట్‌మెంట్స్ వద్ద రూ.15లక్షల వ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. నాయకులు ఆవుల జగన్ యాదవ్, దశరథ్ పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీకాలనీ రోడ్డు నం.1లో గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న కార్పొరేటర్ శిరీషబాబురావు తదితరులు

కూకట్‌పల్లిలో రాస్తారోకో పాల్గొన్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తదితరులు

ఓల్డ్‌బోయిన్‌పల్లిలో రాస్తారోకోలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

బాలానగర్‌లో పార్టీ కార్యకర్తలతో కలిసి రాస్తారోకోలో పాల్గొన్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి

ఆకట్టుకున్న భరతనాట్య నృత్య ప్రదర్శన

వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురు కళాకారుల నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శనివారం భరతనాట్య కళాకారుడు కరుణ కేతన్ భక్త శంకర శ్రీగిరి, రామచంద్ర భజన, దేశ్ తిల్లాన అంశాలను ప్రదర్శించి ఆకట్టుకున్నాడు. అనంతరం నిత్య మనందరం తన శిష్య బృందంతో కలిసి రంగపూజ, గణేశ కౌతం, భాగ్యదా లక్ష్మి, మోహినియాట్టం వర్ణం, మూషిక వాహన, శబ్దం, కీర్తనం, తోడయా మంగళం అంశాలను భరతనాట్యం, మోహినీయాట్టం నృత్యరూపకాల్లో ప్రదర్శించి అలరించారు. – కొండాపూర్, మార్చి 16

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

దుండిగల్,మార్చి16 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నిజాంపేట్ బండారీ లే అవుట్ కాలనీలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నగరంలోని హైటెక్‌సిటీలోని యశోద హాస్పిటల్స్, బండారీ లే అవుట్ కాలనీ సంక్షేమ సంఘం, మనబ్ సేవా సర్వీస్ టూ మ్యాన్‌కైండ్ అనే ఎన్‌జీవో సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బండారి లేఅవుట్ కాలనీలోని రోడ్డు నంబర్ 3బిలోని కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఈ శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలు, గుండె సంబంధిత వ్యాధులు, ఎముకలు, నేత్ర, దంత వైద్య పరీక్షలు నిర్వహించగా.. పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 300 మంది వరకు స్థానికులు శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వాసన్ ఐ కేర్ వైద్యులు నేత్ర పరీక్షలు నిర్వహించగా, ప్రైమ్ రిహాబ్ సొల్యూషన్స్ సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులతో పాటు పెద్దలకు హియరింగ్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.

ఆర్ట్ గ్యాలరీలో చిత్ర ప్రదర్శనలు

ప్రముఖ సృజనాత్మక చిత్రకారుడు యూ.విజయ్‌కుమార్ తాను రూపొందించిన చిత్రాలతో 'ది ఎనిగ్మాటిక్ మైండ్ స్కేప్స్' పేరిట శనివారం మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ప్రత్యేక చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ వీసీ అండ్ ఎండీ, ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ డాక్టర్ కే లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనలో ఉంచిన చిత్రాలను డాక్టర్ ఎ.నాగేందర్‌రెడ్డి, ఆనంద్ గడప, ప్రకాశ్ బాల్‌జోషిలతో కలిసి తిలకించారు. దీంతో పాటుగా చిత్రకారులు శ్రీనివాస్, డాక్టర్ శ్వేత 'స్పందన' పేరుతో ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనలోని చిత్రాలను సైతం తిలకించారు. – కొండాపూర్, మార్చి 16

చాకలి ఐలమ్మ స్త్రీ శక్తి పురస్కారం అందజేత

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పరస్కరించుకొని శ్రీసాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవ సంస్థ, తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో రవీంద్రభారతీలో చాకలి ఐలమ్మ స్త్రీ శక్తి పురస్కార ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు సుప్రీంకోర్టు అడ్వకేట్ నేరేళ్ల మాల్యాద్రి, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్ అందజేశారు. – బాలానగర్, మార్చి 16

జగద్గిరిగుట్టలో రోడ్ల విస్తరణ, బస్ డిపో నిర్మించాలి

జగద్గిరిగుట్ట, మార్చి 16 : ట్రాఫిక్ సమస్య లేకుండా జగద్గిరిగుట్ట మెయిన్‌రోడ్డును విస్తరించి ఆర్టీసీ బస్‌డిపో నిర్మించాలని సీపీఐ నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు సమస్య పరిష్కరించాలని కోరుతూ లాస్ట్‌బస్టాప్‌లో శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహం, ఔట్ పోస్ట్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఇరువైపులా ఆక్రమణలు తొలగించి విస్తరించాలని కోరుతూ ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. సమస్య పరిష్కారమయ్యే వరకు తమ పోరాటానికి ప్రజలు మద్దతు పలకాలని కోరారు. ఏసురత్నం, రాములు, హరినాథ్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వంతెనల నిర్మాణంలో జియో టెక్నాలజీ దోహదం

జేఎన్‌టీయూ వీసీ డాక్టర్ కట్టా నర్సింహారెడ్డి

జియో టెక్నాలజీ సదస్సులో పాల్గొన్న జేఎన్‌టీయూ వైస్ చాన్సలర్ డాక్టర్ కట్టా నర్సింహారెడ్డి, ప్రొఫెసర్లు తదితరులు

బాలానగర్, మార్చి16: వంతెనల నిర్మాణంలో జియో టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుందని జేఎన్‌టీయూ వైస్ చాన్సలర్ డాక్టర్ కట్టా నర్సింహారెడ్డి అన్నారు. శనివారం జేఎన్‌టీయూ యూనివర్సిటీ క్యాంపస్‌లో కాలేజీ సివిల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక్కరోజు జియో టెక్నికల్ అప్లికేషన్స్ సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సదస్సుకు ఆయనతో పాటు రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, సివిల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీ నర్సింహారెడ్డి, సివిల్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ డాక్టర్ ధీన్‌కుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థుల పరిజ్ఞానం సమాజానికి దేశానికి ఉపయోగపడేలా ఆలోచన చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఐఐటీ ప్రొఫెసర్ ఎంఆర్ మాధవన్, టాటా ప్రొడక్ట్స్ జీఎం ఆశ్వర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పీజీ విద్యార్థులకు భోజనశాల ప్రారంభం

యూనివర్సిటీలో పీజీ విద్యార్థుల సౌకర్యాలు దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన భోజనశాలను జేఎన్‌టీయూ వైస్ చాన్సలర్ డాక్టర్ కట్టా నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రెక్టార్ డా. కె విజయ కుమార్‌రెడ్డి, డా,కె వెంకటేశ్వర్‌రావు, చీఫ్ ఇంజినీర్ డా. వెంకటేశ్వర్‌రెడ్డి, పలువురు డైరక్టర్లు, కళాశాల ప్రిన్సిపాల్, హస్టల్ వార్డన్ తదితరులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్



రాజీవ్‌గృహ కల్పలో పర్యటించిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామకృష్ణారావు

దుండిగల్, మార్చి 16 : సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మదర్ థెరిస్సా రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్, నల్ల పోచమ్మ, శివాలయం ఆలయ కమిటీ అధ్యక్షుడు పితాని శ్రీనివాసరావుతో కలిసి కమిషనర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గృహ కల్పవాసులు ఇంటి పన్నులను సకాలంలో చెల్లించాలన్నారు. సంబంధిత అధికారులు ప్రతి ఇంటికి వచ్చి ఇంటికి వచ్చిన సమయంలో టాక్సీ డబ్బులు చెల్లించాలని సూచించారు. కాలనీ ప్రజలు అందరూ బిల్‌కలెక్టర్లకు, అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పితాని శ్రీనివాసరావుతోపాటు ముంగండ వెంకటేశ్వరరావు, లాభిషెట్టి నరేశ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

కమిటీ సభ్యుల ఐకమత్యంతోనే కాలనీల అభివృద్ధి

నిజాంపేట్ మేయర్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి దంపతులను కలిసిన వెంకట్రాయనగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు

దుండిగల్,మార్చి16: సంక్షేమ సంఘాల కమిటీ సభ్యుల ఐకమత్యంతో కాలనీలు మరింత అభివృద్ధి చెందుతాయని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ వెంకట్రాయనగర్ కాలనీ సంక్షేమసంఘం నూతనంగా ఎన్నికైన సందర్భంగా కమిటీ సభ్యులు శనివారం మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి దంపతులను బాచుపల్లి హిల్ కౌంటీలోని మేయర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాలనీ సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామకృష్ణ, స్వరూపరావు, కార్యదర్శి రాజేశ్, కోశాధికారి చందుకుమార్, జాయింట్ సెక్రటరీలు లక్ష్మణ్‌రావు, అజయ్ ఝా, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

కొంపల్లి పిసన్ స్కూల్

విద్యార్థుల అరుదైన రికార్డు

- 150 మంది బాలికలు కరాటే, తైక్వాండో 15 రకాల విన్యాసాలు
- ఒక్కో విన్యాసం 50 సార్లు 45 నిమిషాల వ్యవధిలో ప్రదర్శన
- తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో నమోదు

కుత్బుల్లాపూర్,మార్చి16 : కొంపల్లిలోని పిసన్ స్కూల్ విద్యార్థులు కరాటే, తైక్వాండో విభాగంలో అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. శనివారం పాఠశాలలో జరిగిన రికార్డు నమోదు కార్యక్రమం చూపరులను అబ్బురపరిచింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చైర్మన్ డా.చింతపట్ల వెంకటాచారి సమక్షంలో జరిగిన విన్యాసంలో విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. 150 మంది బాలికలు కరాటే, తైక్వాండోలో 15 రకాల విన్యాసాలు ఒక్కొక్కటి 50 సార్లు 45 నిమిషాల వ్యవధిలో ప్రదర్శన కొనసాగించి అద్భుతాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా రికార్డు సంస్థ చైర్మన్ డా.చింతపట్ల వెంకటాచారి మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఓ కొత్త విభాగం రికార్డుగా గుర్తిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించి స్కూల్ ప్రిన్సిపాల్ అస్మా షహీదకు ధ్రువీకరణ పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో తైక్వాండో ట్రైనర్ పోలా మహేశ్, న్యాయ నిర్ణేతలు సంతోష్ ఫ్రాన్సిస్, మాల్యాద్రి, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు బుక్‌ఆఫ్ రికార్డులో చోటుసంపాదించుకున్న స్కూల్ విద్యార్థులు

ఘనంగా వీఎన్ఆర్ విజేఐఈటీ కళాశాల వార్షికోత్సవం

మాట్లాడుతున్న డా.పావులూరి సుబ్బారావు

దుండిగల్,మార్చి16:నగర శివారు,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి,ప్రగతినగర్‌లోని వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(వీఎన్ఆర్,వీజేఐఈటీ) కళాశాలలో 'సింటిలేషన్స్-2కే24' పేరుతో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న వేడుకలు శనివారంతో ముగిశాయి. చివరి రోజు శనివారం కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంత్ టెక్నాలజీస్ సంస్థ వ్యవస్థాపక చైర్‌పర్సన్ డా.సుబ్బారావు పావులూరి, డీఆర్‌డీఎల్ సంస్థ శాస్త్రవేత్త, సంచాలకులు డా.జేపీ.శ్రీనివాసమూర్తి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని పెంపొందించుకునే నైపుణ్యాలు, విలువలు పెంపొందించుకోవాలన్నారు. అనంతరం గత విద్యా సంవత్సరంలో అత్యున్నత ప్రతిభకనబరిచి బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిథులు ప్రశంసాపత్రాలు అందజేశారు. కళాశాలలో జరుగుతున్న సాంస్కృతికోత్సవం 'సింటిలేషన్స్- 2కే24'లో భాగంగా కళాశాలలోని సంగీత కూటమి క్రెసెండో సభ్యులే కాక ప్రముఖ చలనచిత్ర గాయనీగాయకులు హరిచరణ్, రమ్య బెహరా,దినకర్ కల్వల,కొంచెం హాటకే చిత్ర బృందం,విజ్ఞానజ్యోతి సంస్థ ప్రధాన కార్యదర్శి జేఎస్.రావు, ప్రధానాధ్యాపకులు సీడీ.నాయుడు, సంచాలకులు పాల్గొన్నారు.

రజక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

దుండిగల్, మార్చి 16 : రజక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రజకుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటునందించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రజక సంఘం నాయకుడు సింగారం మల్లేశ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో సుమారు 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ప్రభుత్వం రజకులను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రజక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యాధికారి ఉద్యోగ విరమణ

బాలానగర్ , మార్చి 16: కూకట్‌పల్లి మండల విద్యాధికారి ఆంజనేయులు ఉద్యోగ విరమణ ఘనంగా జరిగింది. శనివారం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దేవి గ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన క్యాక్రమంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ట్రాస్మా నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేసింది. నూతన డైరీ, క్యాలండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కమలాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి రవిబాబు, కోశాధికారి సుబ్రమణ్యం, కరస్పాండెంట్‌లు రామకృష్ణ, పంచశీల శ్రీనివాస్, సయ్యద్ జమీల్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

బాలానగర్, మార్చి 16 : రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టడం పట్ల రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం మూసాపేట చౌరస్తాలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యుడు సీఎం రేవ